RNI No. TELTEL/2023/85185

# తెలంగాణ గవాక్షం

సమస్త సమాచార వీక్షణం | సాయంకాలం దినపత్రిక

Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com

సంపుటి: 2 ‖ సంచిక : 277 ‖ బుధవారం ‖ 05-03- 2025 ‖ పేజీలు : 8 ‖ వెల : రూ.3



మహిళలను గౌరవించే చోటే దేవతలు కొలువు

2లో

# హోరాహోరీ!

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాలపై ఉత్కంఠ
- ముగ్గురు అభ్యర్థుల మధ్యే తీవ్ర పోటీ
- రెండో ప్రాధాన్యత ఓట్లతేనే తేలనున్న విజేత
- ఆరో రౌండ్‌కు 6,931 ఓట్లతో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ముందంజ
- 211 ఓట్ల ఆధిక్యంలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి

**గవాక్షం, కరీంనగర్ ప్రతినిధి :**

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు మంగళవారం రాత్రి 6 రౌండ్లు ముగిసేసరికి బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి పై 6,931 ఓట్ల ఆధిక్యం కనబరిచారు. లెక్కింపు మొదలైన మొదటి రౌండ్ నుండి బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి వరుసగా 5 రౌండ్లలో ఆధిక్యం కొనసాగిస్తూ వచ్చారు. 6 వ రౌండుకు వచ్చేసరికి 211 ఆధిక్యంతో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఆదిక్యం కనబరిచారు. 6 రౌండ్లు ముగిసేసరికి బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి- 45,401, కాంగ్రెస్ అభ్యర్థి



మిగతా 2వ పేజీలో...






# ఇప్పుడు ఏం చేసేది?

- స్పీకర్‌కు సమస్యగా మారిన పార్టీ పిరాయింపులు
- ఎమ్మెల్యేల అనర్హత కేసులో సుప్రీంకోర్టు నోటీసులు
- స్పీకర్‌తోపాటు మరికొందరికీ తాఖీదులు జారీ
- అఫిడవిట్ దాఖలుకు 22వరకు గడువు విధింపు
- కేసు విచారణ 25వ తేదీకి వాయిదా వేసిన సుప్రీంకోర్టు

**గవాక్షం, న్యూఢిల్లీ :**

పార్టీ పిరాయింపుల వ్యవహారం తెలంగాణ స్పీకర్‌కు తలనొప్పిగా మా-రుతోంది. సుప్రీంకోర్టులో జరుగుతున్న విచారణ సమస్యగా పరిణమిస్తోంది. ఎంతకాలం తీసుకుంటారని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నిస్తూనే నోటీసులు జారీ చేయడం పదిమంది ఎమ్మెల్యేల పదవులకు ఉచ్చు బిగిస్తోంది. పిరాయింపులను సమర్థిస్తే సుప్రీం ధర్మాసనం ఎలా స్పందిస్తుందో? వారిని సస్పెండ్ చేస్తే పరిస్థితులు ఎలా ఉండను న్నాయోననే ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు నోటీసుల నేపథ్యంలో అటు ప్రభుత్వం, ఇటు శాసనసభ సభాపతి ఇరకాటంలో పడినట్లయింది. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన ఎమ్మె ల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరి గింది. గత విచారణ సందర్భంగా ఫిరా యింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకో దానికి ఎంత సమయం తీసుకుంటారో స్పీకర్‌తో సంప్రదించి వివరాలు అందించాలని ధర్మాసనం ఆదేశించింది. కౌంటర్లు దాఖలు చేయడానికి ఇప్పటి వరకు తమకు ఎలాంటి నోటీసులు రాలేదని, సాంకేతికంగా ఇది గమనించాల్సిన

మిగతా 2వ పేజీలో...



# మామునూరు ఏయిర్‌పోర్టుకు భూ సమస్య

- సర్వేను అడ్డుకున్న నక్కలపల్లి రైతులు
- ఎకరాకు రూ.5కోట్లు ఇవ్వాలని డిమాండ్
- వరంగల్ - నెక్కొండ రహదారిపై నిరసన

**గవాక్షం, వరంగల్ :**

మామునూర్ ఎయిర్పోర్ట్ కోసం భూ సేకరణలో భాగంగా అధికారులు బూ సర్వే నిర్వహిస్తుండగా తమకు అన్యాయం జరుగుతుందని రైతులు,మహిళలు అడ్డుకున్నారు. వరంగల్ జిల్లా మామునూరు ఎయిర్పోర్ట్ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఎయిర్ కోర్టుకు కావలసిన భూసేకరణకు అధికారులు సర్వేను ప్రారంభించారు. ఈ క్రమంలో సంగెం మండలం గుంటూరుపల్లి ల,నక్కలపల్లి గ్రామాలకు చెందిన రైతులు వారి భూములను కోల్పోతున్నారని సర్వేకు వచ్చిన అధికారులను అడ్డుకున్నారు. ఒకసారిగా కొంత ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు భారీగా మోహరించారు.మహిళలు రైతులు రోడ్డుపై భూ సర్వే కి వచ్చిన అధికారులకు తమ భూములు కోల్పోతున్నామని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. తమ గ్రామంలోనికి వెళ్లడానికి రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలని దీంతోపాటు తాము



కోల్పోతున్న భూములకు ప్రభుత్వం తక్కువ ధరను కట్టిస్తున్నారన్నారు.దీంతో తాము రోడ్డున పడుతున్నామన్నారు. ఎంతోమంది ఇంటి నిర్మాణం కోసం వెంచర్ల లో భూములను కొన్నామని వాటికి ప్రభుత్వం సరైన దరను కట్టించాలని, తాము వ్యవసాయ పశుసంపద మీద ఆధారపడి జీవిస్తున్నామని తమకు రోడ్డు

మిగతా 2వ పేజీలో...

# రూ. 1,891 కోట్ల బకాయిలు చెల్లించండి

- సీఎంఆర్ డెలివరీ సమయం పొడిగించండి
- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ రెడ్డి వినతి

**గవాక్షం, ఢిల్లీ:**

భారత ఆహార సంస్థకు (ఎఫ్‌సీఐ) 2014-15 ఖరీఫ్ కాలంలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు బకాయి పెట్టిన రూ. 1,468.94 కోట్లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం కలిశారు. నాడు అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని కేంద్ర మంత్రి దృష్టికి



వారు తీసుకెళ్లారు. బకాయిలు పెట్టి పదేళ్లయినందున వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021, మే నుంచి 2022, మార్చి వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్ నెలలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను

మిగతా 2వ పేజీలో...

# నీట్‌కు ఏర్పాట్లు చేయండి

- కలెక్టర్లకు సీఎస్ ఆదేశం
- టెలీకాన్ఫరెన్స్‌లో సూచనలు

**గవాక్షం, హైదరాబాద్ :**

మే 4న జరగనున్న నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో రాష్ట్రానికి మంచి ట్రాక్ రికార్డు ఉందని, మౌలిక సదుపాయాలు, తగిన భద్రతా ఏర్పాట్లు ఉన్న ప్రభుత్వ భవనాలను గుర్తించి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మంగళవారం



డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. కేంద్రీయ విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల వంటి

మిగతా 2వ పేజీలో...

# కేసీఆర్‌పై హైకోర్టులో కేసు

- అసెంబ్లీకి రాకపోవడంపై పిల్

**గవాక్షం, హైదరాబాద్ :**

బీఆర్ఎస్ అధినేత, ఎమ్మెల్యే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. విజయ్‌పాల్‌రెడ్డి వేసిన ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యంపై కోర్టులో విచారణ జరిగింది. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్.. అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలను లేవనెత్తాల్సిన బాధ్యత ఆయనపై ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కొన్ని నెలలుగా ఆయన అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనడం లేదని, ఇలా సమావేశాలకు హాజరు కాకుంటే



చట్టప్రకారం అనర్హుడిగా ప్రకటించవచ్చన్నారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయాలని ధర్మాసనం ముందు వాదనలు వినిపించారు. కాగా.. ఈ వ్యాజ్యంలో జోక్యం చేసుకోవడానికి కోర్టు

మిగతా 2వ పేజీలో...

# ఐపీఎల్‌కు ఉప్పల్ స్టేడియం రెడీ

- అభిమానులకు ఇబ్బందులు కల్గకుండా ఏర్పాట్లు
- టిక్కెట్ల విక్రయంలో పారదర్శకత పాటించాలని ఆదేశం
- హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు

**గవాక్షం, హైదరాబాద్:**

ఐపీఎల్-18వ సీజనకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు వెల్లడించారు. మంగళవారం ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) యాజమాన్యంతో హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ఐపీఎల్ ఏర్పాట్లపై



సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ఐపీఎల్ పాలకమండలి నిబంధనల ప్రకారం అభిమానులకు ఎలాంటి ఇబ్బందలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. గత ఏడాది

మిగతా 2వ పేజీలో...

RNI No. TELTEL/2023/85185
తెలంగాణ గవాక్షం
సమస్త సమాచార వీక్షణం
సాయంకాలం దినపత్రిక
Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com

# మైలార్‌దేవ్‌పల్లి ఏటీఎంలో దొంగలు

- తెరుచుకోకపోవడంతో నిప్పుపెట్టిన దుండగులు
- ధ్వంసమైన ఏటీఎం మిషన్, దగ్ధమైన కరెన్సీ



**గవాక్షం, మైలార్‌దేవ్‌పల్లి :**
దొంగలు రెచ్చిపోయారు. ఏటీఎం తెరుచుకోకపోవడంతో ఏకంగా నిప్పుపెట్టారు. దీంతో అందులో ఉన్న నగదు దగ్ధమయ్యాయి. మైలార్‌దేవ్‌పల్లిలోని మధుబన్‌కాలనీ వద్ద గల ఏటీఎంలోకి దొంగలు చొరబడ్డారు. ఏటీఎం మిషన్‌ను పగలగొట్టేందుకు విఫలయత్నం చేశారు. ఎంతకీ తెరుచుకోకపోవడంలో పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. మంటల్లో మిషన్ ధ్వంసం కాగా, అందులో ఉన్న రూ.7లక్షల నగదు కాలిబూడిదైంది. మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా దొంగలను పట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు.

# కట్న వేధింపులకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

**రాయదుర్గం పీఎస్ పరిధిలో ఘటన..ఆరు నెలల క్రితమే ప్రేమ వివాహం**



**గవాక్షం, హైదరాబాద్ :**
వరకట్న వేధింపులకు ఓ మహిళా.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బలైంది. ప్రేమ వివాహం ఆరు నెలలు గడిచిందో లేదో.. కట్నం ఆమెను కాటికి పంపింది. రాయదుర్గం పీఎస్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. రాయదుర్గం పీఎస్ పరిధిలోని ప్రశాంతి హిల్స్‌లో నివాసం ఉంటున్న దేవిక, సతీశ్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. ఆరు నెలల క్రితం గోవాలో వివాహం చేసుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకొని దేవిక ఆత్మహత్య చేసుకుంది. సోమవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో దేవిక ఆత్మహత్యకు పాల్పడినట్టు భర్త సతీష్ చెబుతున్నాడు. పోలీసులకు, దేవిక కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించాడు. భార్యాభర్తల మధ్య గొడవలే దేవిక ఆత్మహత్యకు కారణంగా తెలుస్తుంది. భర్త వరకట్న వేధింపులే తమ కూతురి ఆత్మహత్యకు కారణమని దేవిక తల్లి రామలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, రాయదుర్గం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




# కొడిమ్యాలలో టెన్త్ విద్యార్థులకు పెన్నులు పంపిణీ

**గవాక్షం, కొడిమ్యాల ప్రతినిధి :**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ సెకండరీ పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్, మరియు మండలంలోని పలు పాఠశాలల 10వ,తరగతి విద్యార్థినీ విద్యార్థులకు తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ద్వారా చిలుకూరి బాలాజీ ఆలయంలోని శివాలయ ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మహరం మహారాజు గారి సహకారంతో మంగళవారం ఉచితంగా పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా శ్రీనివాసులు సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఊట్కూరి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం కోసం, పరీక్షలకు సూచనలు సలహాలు ఇచ్చి అనంతరం ఉచితంగా పెన్నుల పంపిణీ చేయడం జరిగింది. సోల్జర్ కి గన్ను ఎంత ముఖ్యమో స్టూడెంట్ కి పెన్ను అంతే ముఖ్యం. అనే నినాదంతో నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు కాబట్టి, ఈ పదవ%ఖు% తరగతి విద్యార్థులు ఒక లక్ష్యం తీసుకొని ఈ 10వ,తరగతి విద్యార్థులు అత్యున్నత స్థాయిలో ఉత్తీర్ణులై తమ లక్ష్యసాధనలో విజయం సాధించి, రేపటి తరానికి అందరికీ ఆదర్శంగా ఉంటూ భారతదేశ సంస్కృతి పరంపరను, దేశ గౌరవాన్ని కాపాడుతారని ఈ పెన్నులు పంపిణీ చేయడం జరిగిందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు ఇజ్జగిరి శ్రీనివాస్, మొగిలిపాలెం శ్రీనివాస్, బూట్ల రాజమల్లయ్య, కొండూరి సురేష్, చెన్న దేవేందర్, బల్ల చిన్న అంజయ్య, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**గవాక్షం, మల్యాల :**
మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు గ్రామానికి చెందిన పసుపులేటి చందు అనారోగ్యంతో మరణించగా అతని అంత్యక్రియల ఖర్చులకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం స్థానిక నాయకులు ఎమ్మెల్యే సత్యం దృష్టికి తీసుకెళ్ళాగా వెంటనే స్పందించి మృతుని దహన సంస్కారాల నిమిత్తం 5వేల రూపాయలు పంపించగా వాటిని యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, యూత్ కాంగ్రెస్ మల్యాల మండల ఉపాధ్యక్షుడు నాగులపేట సంజీవ్, గుర్రం సాయి,బండల్ల నరేష్, ముత్యం మధు, రమణ, శ్రీకాంత్, స్థానిక నాయకులతో కలిసి మృతుని కుటుంబానికి అందజేశారు.



# మహిళలను గౌరవించే చోటే దేవతలు కొలువు

**సీపీ సుధీర్ బాబు వెల్లడి**

**గవాక్షం, హైదరాబాద్ :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాచకొండ కమిషనరేట్ మరియు రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నాగోల్ లోని పిబిఆర్ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల రాచకొండ పోలీసు మహిళా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమీషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ గారు మాట్లాడుతూ మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. తమ జీవితంలో ఎన్నోరకాల వివక్షలను ఎదుర్కొంటూ, వారి ప్రతిభను ప్రదర్శించడంలో ఎదురైన అవరోధాలను అధిగమిస్తూ అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు. మన దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు మెరుగ్గా రాణిస్తున్నారని, లాయర్లుగా, పోలీసు అధికారులుగా, ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా, విద్యావేత్తలుగా, మరెన్నో ఇతర రంగాల్లో పని చేస్తూ తమ విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి అందిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం మన భారత ఉపఖండంలో ఉన్న గొప్ప విషయం అని, మన దేశంలోనే కాక పొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్ మరియు పాకిస్తాన్ లో కూడా స్త్రీలు అధ్యక్ష, ప్రధాని పదవులు నిర్వహించే స్థాయికి చేరుకున్నారని గుర్తు చేశారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, రాచకొండ పోలీసు కమిషనరేట్ లో పలు విభాగాల్లో వందల మంది మహిళలు సమర్థవంతంగా పని చేయడం పట్ల కమీషనర్ హర్షం వ్యక్తం చేశారు. రిసెప్షన్ వంటి క్లరికల్ బాధ్యతలు మాత్రమే కాక ఎస్ఓటీ, ట్రాఫిక్, క్రైమ్ వంటి విభాగాల్లో కూడా క్లిష్టమైన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస మరియు వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. రాచకొండ కమిషనరేట్ మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజీగిరి పద్మజ ఐపీఎస్, డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపిఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి రోడ్ సేఫ్టీ మనోహర్, డిసిపి ట్రాఫిక్ 1 మల్లారెడ్డి, డిసిపి ట్రాఫిక్ 2 శ్రీనివాసులు, డీసీపీ వుమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రిలతో పాటు పలువురు రాచకొండ కమిషనరేట్ మహిళా పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇప్పుడేం చేసేది?

మొదటిపేజీ తరువాయి..

విషయమని రాష్ట్ర ప్రభు త్వం, అసెంబ్లీ కార్యదర్శి తరపు న్యాయ వాదులు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శి, 10 మంది ఎమ్మెల్యేలు, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఈనెల 22లోపు నోటీసులకు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ మాసిహ్ జార్జ్‌ల ధర్మాసనం మార్చి 25కి వాయిదా వేసింది.

**సుప్రీంకోర్టు ప్రశ్నల పరంపర!**

పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసును బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు రీజనబుల్ టైమ్ అంటే ఎంతో చెప్పాలని పశ్నిం



చింది. రీజనబుల్ టైమ్ అంటే గడువు ముగిసే వరకా? ఆపరేషన్ సక్సెస్ ,పేషంట్ డెడ్ అనే తీరుసరికాదని జస్టిస్ బీఆర్ గవాయి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య విధానాలు ఏం కావాలి ఎంత సమయంకావాలో? చెప్పండి ఆపరేషన్ సక్సెస్ ,పేషంట్ డెడ్ అనే తీరు సరికాదు అని బీఆర్ గవాయి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది అర్యమ సుందరం తన వాదనలు వినిపించారు. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోకుండా ఆలస్యం చేసే ఎత్తుగడలు అనుసరిస్తున్నారు. స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడమంటే రాజ్యాంగమిచ్చిన విధులను నిర్వహించడంలో విఫలమైనట్లేనని అన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు విచారణను వాయిదా వేసింది. మరోవైపు గత వాదనల్లో తెలంగాణ స్పీకర్ తీరుపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే! తగిన సమయం సరైన సమయం అంటూస్పీకర్ చెబుతూ కాలయాపన చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. మహారాష్ట్ర తరహాలో ఎమ్మెల్యేల పదవీకాలంముగిసేదాకా ఆగుతారా! అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్లపై పూర్తివాదనలు విన్నాకే ఆ సరైన సమయంపై తామే ఓ నిర్ణయం తీసుకుంటామని, అవసరమైతే స్పీకర్ కు సూచనలు చేయడానికి ఉన్న అవకాశాలను కూడా పరిశీలిస్తామని తెలిపింది.

# రూ. 1,891 కోట్ల బకాయిలు చెల్లించండి

మొదటిపేజీ తరువాయి..

ధ్రువీకరించుకొని అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. 2021, జూన్ నుంచి 2022, ఏప్రిల్ వరకు నాన్ ఎన్ఎఫ్ఎస్ఎ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రిని వారు కోరారు. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) గడువును నెల నెల రోజులు కాకుండా కనీసం నాలుగు నెలలు పొడిగించాలని, అప్పుడే సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని కేంద్ర మంత్రి జోషికి తెలియజేశారు.

**4 వేల మెగావాట్ల మంజూరును పునరుద్ధరించండి...**

తెలంగాణ రాష్ట్రానికి పీఎం కుసుమ్ కింద గతంలో ఇచ్చిన 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తికి అనుమతులను పునరుద్ధరించాలని కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు గతంలో నాలుగు వేల మెగావాట్లకు



అనుమతులు ఇచ్చిన కేంద్రం తర్వాత దానిని వెయ్యి మెగావాట్లకు కుదించిందని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుదుత్పత్తిని తాము ప్రోత్సహిస్తున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. పౌరసరఫరాల శాఖ బకాయిల విడుదల, 4 వేల మెగావాట్ల మంజూరు పునరుద్ధరణ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. సమావేశంలో ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి మాణిక్‌రాజ్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# హోరాహోరీ!

మొదటిపేజీ తరువాయి..

నరేందర్ రెడ్డి- 38,470, 3.బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ 31,481ఓట్లను సాధించారు. ఇప్పటి వరకు 6 రౌండ్ల అనంతరం బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి 6,931 ఓట్ల ఆధిక్యంలో ముందున్నారు. ఎన్నికల లెక్కింపు ఫలితాల ప్రకారం హెూరాహెూరీగా ముగ్గురు అభ్యర్థుల మధ్యలోనే పోటీ కొనసాగడంతో మొదటి ప్రాధాన్యత ఆదారంగా అభ్యర్థి విజయం తేల్చడం అసాధ్యంగా మారింది. దీంతో రెండవ ప్రాధాన్యత ఓట్లే ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కీలకంగా మారనున్నాయి. మొదటి ప్రాధాన్యత ఓటు తమ తమ పార్టీ అభ్యర్థులకు వేసినప్పటికి రెండో ప్రాధాన్యత ఓటు మాత్రం హరికృష్ణ కే వేశారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసేసరికి మూడోస్థానంలో ఉన్న ప్రసన్న హరికృష్ణ రెండవ స్థానానికి చేరుకుంటే హరికృష్ణకు రెండవ ప్రాధాన్యత ఆదారంగా విజయ అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తుంది.

# నీట్‌కు ఏర్పాట్లు చేయండి

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ భవనాలను వెంటనే గుర్తించి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. భూ క్రమబద్ధీకరణ పథకం పురోగతిని కూడా సీఎస్ సమీక్షించారు. ఇప్పటి వరకు అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ నెల 31 వరకు క్రమబద్ధీకరణ రుసుము చెల్లించిన దరఖాస్తులకు రిబేట్ (రాయితీ)పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. గతంలో నామమాత్రపు ఫీజులు చెల్లించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి ఆ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని కూడా పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, లా అండ్ ఆర్డర్ ఏడీజీపీ మహేశ్ భగవత్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్, ఇతర అధికారులు టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# మామునూరు ఏయిర్‌పోర్టుకు భూ సమస్య

మొదటిపేజీ తరువాయి..

మార్గాన్ని కోల్పోతే తమ జీవనోపాధి పోతుందని రైతులు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని తమకు జీవనోపాధిని కల్పిస్తూ, తమకు రోడ్డు మార్గాన్ని కల్పించాలని రైతులు,మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎలక్షన్ కోడ్ ఉండడంతో ఆందోళనను నిర్వహించడానికి ఎలాంటి పర్మిషన్ లేదని పోలీసులు రైతులను మహిళలను వెనక్కి పంపించారు. భూమి కోల్పోతున్న తమకు మార్కెట్ ధరను చెల్లించేంతవరకు తాము పోరాటం చేస్తామని రైతులు తెలిపారు.

# కేసీఆర్‌పై హైకోర్టులో కేసు

మొదటిపేజీ తరువాయి..

పరిధి ఏంటని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ పిల్‌కు అర్హత లేదని శాసనసభ వ్యవహారాల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే, కోర్టులు జోక్యం చేసుకోవచ్చని, ఈ మేరకు వాదనలు వినిపించడానికి గడువు కావాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరడంతో విచారణను కోర్టు 2 వారాలకు వాయిదా వేసింది.

# ఐపీఎల్‌కు ఉప్పల్ స్టేడియం రెడీ

మొదటిపేజీ తరువాయి..

కార్పొరేట్ బాక్సుల్లోని ఏసీలు, వాష్‌రూమ్స్ వల్ల కొన్ని చోట్ల తలెత్తిన సమస్యలు ఈసారి పునరావృతం కావద్దని సూచించారు. టిక్కెట్ల విక్రయం పూర్తి పారదర్శకంగా జరగాలని, స్టేడియంలో విక్రయించే ఆహార పదర్థాలు నాణ్యత బాగుండాలని, అధిక రేట్లకు విక్రయించవద్దని చెప్పారు. అనంతరం డ్రెసింగ్ రూమ్స్, కార్పొరేట్ బాక్సుల్లో జరుగుతున్న పనులను ఉపాధ్యక్షుడు దల్జిత సింగ్, సహాయ కార్యదర్శి బసవరాజు, కోశాధికారి సీజే శ్రీనివాస్, కౌన్సిలర్ సునీల్ కుమార్ తో కలిసి జగన్ మోహన్ రావు పర్యవేక్షించారు.

RNI No. TELTEL/2023/85185
తెలంగాణ గవాక్షం
సమస్త సమాచార వీక్షణం
సాయంకాలం దినపత్రిక
Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com





## గుంతలున్నాయి జాగ్రత్త

### ఎటు చూసినా గుంతలే ఆదమరిస్తే అంతే..

**గవాక్షం,, ఎల్లారెడ్డిపేట ప్రతినిధి :**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం నారాయణపూర్ సింగారం బండ లింగంపల్లి మీదు గా ప్రయాణించే వాహనదారులు ఆ రోడ్డుపై ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఆటో లో అయినా టు వీలర్ అయిన ఇతర ఏ వెహికల్ అయినా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొనీ వెళ్లే దుస్థితి కలిగింది. గత ప్రభుత్వం ఇంతవరకు ఎల్లమ్మ గుడి నుంచి సింగారం బ్రిడ్జి వరకు ఎటు చూసినా గుంతల మయం బండ లింగంపల్లి అయిన. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఈ రోడ్డును బాగు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు. దీనికి శాశ్వత పరిష్కారం చేయాలని వాహనదారులు వేడుకుంటున్నారు. గుంతల్ని పట్టించుకున్న పాపాన పోలేదు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం లో అయినా వేయించాలని వాహనదారులు వేడుకుంటున్నారు. రాత్రి సమయంలో ప్రయాణించే వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. రాత్రి సమయంలో సింగారం బండ లింగంపల్లి వెళ్లే వాహనదారులకు వీధి దీపాలు లేని దుస్థితి కలిగింది. ఇప్పటికైనా ప్రమాదాలు జరగక ముందే దీనికి సంబంధించిన అధికారులు చొరవ తీసుకొని పనులు చేపట్టాలని వాహనదారులు వాడుకుంటున్నారు. అటుగా వెళ్లే ప్రయాణికులు వాహనదారులు. దీనిని శాశ్వత పరిష్కారం చేయాలని వారు కోరుకుంటున్నారు.



# పసుపు రైతులను ఆదుకోవాలి..

### రైతు ఐక్యవేదిక నాయకుల డిమాండ్..

**గవాక్షం, మెట్‌పల్లి డివిజన్:**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద మార్కుఫెడ్ ద్వారా పసుపు ను15 వేల కనీస మద్దతు ధర కల్పిస్తూ బోనస్ అందజేయాలని వెం టనే కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించా లని కోరుతూ మెట్ పల్లి మార్కెట్ యార్డులో రైతు ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.. మంగ ళవారం రోజున పసుపు రైతులతో కలిసి మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్లోని పసుపు కుప్పలను సందర్శిం చడం జరిగింది గత సంవత్సరం ఇదే సీజన్లో 16 వేల నుండి 18 వేల రూపాయలు వరకు పసుపు ధర పలికిందని ఈ సంవత్సరము ఎనిమిది వేల నుండి పదకొండు వేలు వరకు ధర పలుకుతుంది గత సంవత్సరానికి ఇప్పటికి సగానికి సగం ధర పడిపోవడం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏ విధంగా కొనుగోలు చేశారో ఆ విధంగా కొనుగోలు చేయాలని రైతు ఐక్యవేదిక నాయకులు, రైతులు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జగన్మో హన్ రెడ్డి ఏ విధంగా కొనుగోలు చేశారో అదే విధం గా కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలని రైతు సం ఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి,రైతు ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి, చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి,నాగేశ్వర్ రెడ్డి, రాజారెడ్డి, పాపన్న,బంధేల మల్లన్న,తిరుపతిరెడ్డి,మురళీధర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,ప్రసాద్,కొమ్ముల సంతోష్,ఉ దిగిరి ఆదిరెడ్డి,చిలువేరి తిరుపతి, రైతులు,రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి టీకాపై అవగాహన

**గవాక్షం, కొడిమ్యాల ప్రతినిధి:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆశా డే కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా. శ్రీనివాస్ హాజరై క్షయ వ్యాధి(అడల్ట్ బీ.సీ.జి) టీకా పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి టీకా కనీసం 18 సంవత్సరాల వయస్సు నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న పెద్దలకు సిఫార్సు చేయబడినది. టీకాలు క్షయ వ్యాధిని నివారించడానికి ఉపయోగిస్తారు. ఈ టీకా ను వినియోగించడానికి 60 సంవత్సరాలు పైబడి ఉండి ప్రతి చదరపు మీటర్ కు 18 కిలోల కంటే తక్కువ బాడీ మాస్ ఇండెక్స్ కలిగి ఉండటం,మధుమేహ చరిత్ర కలిగి ఉండటం,పొగాకు, ధూమపానం లాంటివి ఈ వ్యాదికి అర్హత ప్రమానాలు. జనవరి 2021 నుండి ఆక్టీవ్ గా ఉన్న టీ.బీ రోగి తో సన్నిహిత సంబంధం ఉన్నవారు,గత 5 సంవత్సరాలలో టీ.బీ చరిత్ర కలిగి ఉండటం, వంటి వారందరికీ క్షయవ్యాధి టీకా ఇవ్వడం జరుగుతుంది అని జిల్లా డిప్యూటి డి ఎం ఎచ్ ఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా. శ్రీనివాస్ గారు, మండల వైద్యాధికారులు డాక్టర్ పరమేశ్వరి, డాక్టర్ నరేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి. రాజశేఖర్, జిల్లా హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్స్, ఏ.ఎన్.ఎం లు, మరియు ఆశాలు పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్ట్

### రిమాండ్‌కు తరలించిన పోలీసులు

**గవాక్షం, ఎల్లారెడ్డిపేట ప్రతినిధి :**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం మంగళవారం రోజున స్టేషన్ హౌస్ ఆఫీసర్ అయిన ఎల్. రవీందర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ ఉదయం సుమారు 10.15 గంటల సమయంలో పెట్రోలింగ్ చేస్తూ రాజన్నపేట గ్రామ శివారు వద్దకు చేరుకునేసరికి అక్కడ పోలీస్ వాహనానికి ఎదురుగా ఒక ఇసుక లోడ్ చేసుకొని ట్రాక్టర్ రాగ దాని డ్రైవర్ అయిన ఆలకుంట రాజు,గ్రామం గొల్లపల్లి అని ఆ ట్రాక్టర్ యజమాని అయిన శివరాత్రి నర్సింహులు,కృష్ణ నాయక్ తండ రాజన్నపేట చెందిన వారి వద్ద ఇసుక తరలించడానికి అనుమతి పత్రములు చూపమని అడగగా వారు ఎలాంటి అనుమతి పత్రాలు చూపించనందున పంచనామా నిర్వహించి అ ట్రాక్టర్ డ్రైవర్ యజమానిని ఇసుక ట్రాక్టర్ తో సహా పోలీస్ స్టేషన్కు తీసుకు రాగా ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్. రమాకాంత్ కేసు నమోదు చేసి అ ట్రాక్టర్ డ్రైవర్, యజమాని ని అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.





## కొండూరులో ముదిరాజ్‌ల బోనాల పండుగ

**గవాక్షం, రాయపర్తి :**

రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో ముదిరాజ్‌లో పెద్దమ్మతల్లి బోనాల పండుగ నిర్వహించుకున్నారు. రేణుకా ఎల్లమ్మకు సైతం బోనాలు చేశారు. ఈ ఉత్సవాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నేత పరుపాటి శ్రీనివాస్ హాజరయ్యారు. ముదిరాజ్‌లతో కలిసి బోనం ఎత్తుకున్నారు. పండుగలు, జాతరలు, బోనాలు వేడుకలు ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరుస్తాయన్నారు. దేవతామూర్తుల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖంగా ఉండాలని కోరుకున్నారు.



## వధూవరులకు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆశీస్సులు

**గవాక్షం, రాయపర్తి :**

రాయపర్తి మండలం మొరిపిరాల పరిధి జానకమ్మబండ తండాలో నేతావత్ సోమ్లా కుమారుడు ప్రవీణ్ వివాహం మంగళవారం జరిగింది. ఈ పెళ్లికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గజావెల్లి ప్రసాద్, చందు రామ్, మాజీ సర్పంచ్ అనిరెడ్డి యాకుబ్ రెడ్డి, మండల పార్టీ నాయకులు నాగపూరి అశోక్ గౌడ్, చిల్వేరు సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఐలోని మల్లన్న హుండీలు లెక్కింపు

**గవాక్షం, వర్ధన్నపేట :**

వర్ధన్నపేట మండలం ఐనవోలులోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలోని హుండీలను మంగళవారం లెక్కించారు. ఈ ఏడాది జనవరి 18వ తేదీ నుంచి మార్చి 3వ తేదీ వరకు హుండీల్లోని ఆదాయాన్ని గణించారు. 44 రోజులకు గాను హుండీల ద్వారా రూ.42,64,669 ఆదాయం సమకూరింది. అలాగే వివిధ రకాల ఆర్జిత సేవల టికెట్ల అమ్మకం ద్వారా రూ.1,35,94,297 వచ్చాయి. మొత్తంగా మల్లన్న ఆదాయం రూ. 1,78,58,966గా సమకూరింది. నగదుతోపాటు మిశ్రమ వెండి, బంగారం లభించింది. వీటిని తిరిగి హుండీలోనే వేసి సీల్ చేశారు. ఈ లెక్కింపును దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు డి.అనిల్ కుమార్, ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు, ఐనవోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ పి.రమేష్ శ్రీనివాస్, ప్రశాంత్, అర్చక సిబ్బంది, ఒగ్గు పూజారులు మజ్జిగ అశోక్, రాములు పర్యవేక్షించారు.

## అనారోగ్యంతో ములుగు రిపోర్టర్ రమేష్ మృతి

### కుటుంబసభ్యులకు మంత్రి సీతక్క సంతాపం



**ములుగు ప్రతినిధి, గవాక్షం :**

ములుగు వీ6 రిపోర్టర్ గా పనిచేస్తున్న మండలంలోని ఇంచర్ల గ్రామానికి చెందిన కుంచం రమేష్ (35) అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందాడు. కొన్ని సంవత్సరాలుగా ప్రేగుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న రమేష్ పలుమార్లు ఆస్పత్రిలో చికిత్స పొందాడు. ఇటీవల కొంత కోలుకున్న ఆయన తిరిగి 15రోజులుగా అనారోగ్యం పాలయ్యాడు. ములుగులోని ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందిన రమేష్ మంగళవారం ఉదయం మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క ఫోన్ లో కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఆదుకుంటామని పేర్కొన్నారు. కాగా, రమేష్ మృతదేహం వద్ద వీ6 స్టాఫ్ రిపోర్టర్లు కృష్ణమోహన్, అశోక్, ములుగుకు చెందిన మీడియా ప్రతినిధులు షఫీ, దేవేందర్, రఘు, సంపత్, రమేష్, శరత్, సంజీవ్, వెంకన్న, సునీల్, శ్రీనివాస్, రంజిత్, సుజన్, విష్ణు, వెంకటన్న, నరేందర్, అనిల్, తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు.

RNI No. TELTEL/2023/85185
తెలంగాణ గవాక్షం
సమస్త సమాచార వీక్షణం సాయంకాలం దినపత్రిక
Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com

## ఐహెచ్ఆర్ సి ములుగు జిల్లా అధ్యక్షునిగా బానోతు వెంకన్న



**ములుగు ప్రతినిధి, గవాక్షం:**

అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ ములుగు జిల్లా అధ్య క్షునిగా బానోత్ వెంకన్న నియామకమయ్యారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన బానోత్ వెంకన్నను జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు కమిషన్ అధ్యక్షులు షేక్ గౌస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మానవ హక్కులకు భంగం కలగాకుండా తోడ్పడుతానని, మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో గొప్ప అవకాశం కల్పించిన కమిషన్ సౌత్ ఇండియా అధ్యక్షుడు షేక్ గౌస్ కి కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా పూర్తిస్థాయి కమిటీని త్వరలోనే ఏర్పాటు చేస్తామని వెంకన్న తెలిపారు.

## ఇంటర్ డిస్ట్రిక్ ఆర్చరీ ఛాంపియన్ పోటీల్లో ములుగు జిల్లాకు గోల్డ్ మెడల్స్

**గుమ్మడెల్లి రిత్విక్‌కు అభినందనల వెల్లువ**



**ములుగు ప్రతినిధి, గవాక్షం :**

ఇంటర్ డిస్ట్రిక్ ఆర్చరీ ఛాంపియన్ 2025 పోటీలలో ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామానికి చెందిన గుమ్మడెల్లి రిత్విక్ రెండు బంగారు పథకాలను సాధించాడు. సంగారెడ్డి జిల్లా కొల్లాపూర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఆదివారం నిర్వహించిన జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీలలో అండర్ 13, అండర్ 15 విభాగాలలో మొదటి స్థానంలో నిలిచిన రిత్విక్ గోల్డ్ మెడల్స్ సాధించినట్లు కోచ్ డాక్టర్ పల్లెల రవిశంకర్ తెలిపారు. వివిధ జిల్లాల నుంచి 150మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొనగా రిత్విక్ ఆర్చరీ చాంపియన్షిప్ గెలుపొందినట్లు వెల్లడించాడు. ఈనెల 20 నుంచి 29 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరులో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లాలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో రిత్విక్ ఎనిమిదవ తరగతి చదువుతుండగా ఆర్చరీ క్రీడలో రాణిస్తూ జాతీయ స్థాయికి ఎంపికైన రిత్విక్ ను కోచ్ రిశంకర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.



## నితిన్ కుటుంబానికి ఝాన్సీరెడ్డి పరామర్శ

**గవాక్షం, రాయపర్తి:**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామ మాజీ ఎంపీటీసీ చిర్ర ఉపేంద్ర కుమారుడు చిర్ర నితిన్ ఇటీవల ఆత్మహత్య మృతి చెందగా మంగళవారం నితిన్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతినీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈధులకంటీ రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు కాంచనపల్లి వనజ రాణి, మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, గుగులోత్ యాకూబ్ నాయక్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

**గవాక్షం, రాయపర్తి :**

మండలంలోని ఏకే తండా గ్రామంలో జరుగుతున్న దుర్గమ్మ ఉత్సవాలలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి పాల్గొని దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రజలతో కలిసి అమ్మవారికి మొక్కలు చెల్లించుకోవడం సంతోషదాయకంగా ఉందనీ అన్నారు.దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ కందికట్ల రాజయ్య,మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్,మాజీ యూత్ మండల అధ్యక్షులు ఎండి మహమ్మద్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య,రెంటాల గోవర్ధన్ రెడ్డి,మాందాటి సుదర్శన్ రెడ్డి, చెవ్వ కాశీనాథం,చెడుపాక వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



## నేరస్తులను పట్టుకోవడంలో పోలీస్ జాగిలం కీలకం

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**గవాక్షం, హన్మకొండ :**

నేరాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం పోలీసు జాగిలాలు కీలకంగా నిలుస్తున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు నూతనంగా వచ్చిన పోలీస్ జాగిలాలను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పరిశీలించారు. గత 28వ తేదిన మొయినాబాద్‌లోని పోలీస్ జాగిలాల శిక్షణా కేంద్రంలో ఎనిమిది నెలల శిక్షణను పూర్తి చేసుకోని వచ్చిన ఐదు పోలీస్ జాగిలాలు వరంగల్ కమిషనరేట్ పోలీస్ డాగ్ స్క్వాడ్‌లో చేరి విధులు నిర్వహించేందుకు సిద్ధమయినాయి. ప్రేలుడు పదార్థాలను పసిగట్టే ఈ ఐదు జాగిలాల్లో మూడు బెల్జియన్ మాలినోస్, రెండు గొల్డెన్ రీట్రీవర్ జాతులకు చెందిన జాగిలాలు, వీటికి రానా,జానీ,దయానా, మాక్స్, కైరో గా నామకరణం చేయడం జరిగింది. నూతనంగా వచ్చిన ఈ జాగిలాలను సంబంధించిన పూర్తి వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్‌కు హ్యాండ్లర్లు వివరించారు. గతంలోని జాగిలాలు ఎన్నో ప్రేలుడు పదార్థాలను పసిగట్టడంలో విజయం సాధించాయని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గుర్తు చేసారు. నూతనంగా వచ్చిన జాగిలాలకు మెరుగైన వసతిని ఏర్పాటు చేయాల్సిందిగా సిపి సంబంధిత అధికారులను అదేశించారు. కార్యక్రమములో అదనపు డిసిపి సురేష్‌కుమార్, ఆర్.ఐ శ్రీనివాస్, డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ హెడ్‌కానిస్టేబుల్ ప్రభాకర్‌తో పాటు హ్యాండ్లర్లు రాజేష్ కుమార్,వెంకన్న, సురేష్, దిలిప్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**డీఎస్పీ రవీందర్**



**ములుగు ప్రతినిధి, గవాక్షం :**

విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ ఎన్.రవీందర్ సూచించారు. మంగళవారం ఇంచర్ల ఎర్రిగట్టమ్మ వద్ద గల తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ (బాయ్స్) విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిరోధించడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. చదువుపై దృష్టిసారించి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఉపాధ్యాయుల మార్గదర్శనాల మేరకు మెసులుకోవాలన్నారు. ఎవరైనా మాదకద్రవ్యాలకు అలవాటు పడితే పోలీసులకు సమాచారం అందించాలని, యాంటీ డ్రగ్ కమిటీకి కానీ, ప్రిన్సిపల్ కు గానీ తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. విద్యార్థి జీవితం మళ్ళీ మళ్ళీ రాదని, జీవితంలో మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడినట్లయితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, ములుగు సీఐ శంకర్, ఎస్సై సీహెచ్.వెంకటేశ్వర్ రావు, సీడీపీవో ఓంకార్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ కార్యాలయంలో హస్తకళలపై శిక్షణ

**ములుగు ప్రతినిధి, గవాక్షం :**



ములుగు జిల్లా అటవీశాఖ కార్యాలయంలో ఎస్ అండ్ టీ సిరి వాలంటరి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని మేదరి కులస్టులకు అటవీశాఖ ఆధ్వర్యంలో చేతివృత్తులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హార్నమెంటల్ (బాంభో) సామాగ్రి ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం లభించే విధంగా వస్తువులు తయారు చేయడంపై మధ్యప్రదేశ్ కి చెందిన ఇద్దరు ట్రెయినర్ల ట్రయినర్లతో 30మందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ మాట్లాడుతూ చేతివృత్తుల ద్వారా చేసే వస్తువులకు సమాజంలో విపరీతమైన ఆదరణ పెరిగిందని, దీనిని మేదరకులస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందుకు గాను ప్రభుత్వం ద్వారా సహాయం చేయడం జరుగుతుందని, చేతి వృత్తుల వారికి సమాజంలో ఆదాయ వనరులు కూడా పెరుగుతాయని అన్నారు. నెలరోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, ఇక్కడ తయారు చేసిన వస్తువులను స్టాల్స్ ఏర్పాటుచేసి మార్కెట్లో అమ్మడం కోసం ప్రభుత్వం ద్వారా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎఫ్ఆర్ఓ డోలి శంకర్, ఎఫ్బిఓ శ్యామ్ సుందర్, శివ కృష్ణ తో పాటు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరుపాటి పరామర్శ



**గవాక్షం, రాయపర్తి:**

మండలంలోని పెరికేడ్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఐత వెంకన్న తల్లి ఐత ఉప్పలమ్మ,కొండాపురం గ్రామానికి చెందిన పులుగుజ్జి సాయమ్మ ఇటీవల అనారోగ్యలతో మరణించగా మంగళవారం మృతుల కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరు పాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి వేరు వేరుగా 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ లను అందజేశారు.అనంతరం మైలారం గ్రామానికి చెందిన అబ్బుటీ నర్సింహ రెడ్డి ఇటీవల మరణించగా కుటుంబాన్ని పరామర్శించి 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి,లేతకుల రంగా రెడ్డి,తాల్లపల్లి సంతోష్ గౌడ్,గజావెల్లి ప్రసాద్,చిన్నాల రాజబాబు,బండి రాజబాబు,భాషబోయిన సుధాకర్,సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, ఎండీ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Gudimella Ramesh, Printed at Jantha Book Bindings, H.No: 6-8-132, Sagaraveedi, Hanamkonda, Chowrasta, Warangal District - 506001, Telangana State, Published at Flat No 201, Sita Rama Yashoda Nilayam, Pochammakunta, Hanamkonda - 506001, Warangal District, Telangana State. Editor : Gudimella Ramarao, RNI No: TELTEL/2023/85185, Cell: 8686666222, Email: gawaksham@gmail.com